పలు కుటుంబాలకు హరీశ్‌రావు పరామర్శ

కోడూరు రామును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట/నంగునూరు,జూన్ 9 : పలువురు కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించారు. సిద్దిపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కోడూరు రాము తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. నంగునూరు మండలం మగ్ధంపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ లావణ్య శంకర్ అత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మల్లయ్య, ప్రభాకర్ రెడ్డి, భిక్షపతి నాయక్, తదితరులు ఉన్నారు.

మగ్ధంపూర్ మాజీ ఎంపీటీసీలావణ్య శంకర్ ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావు

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శ

తిర్మాలాపూర్ మాజీ సర్పంచ్ యాదవరెడ్డిని పరమర్శిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్, జూన్ 9 : దౌల్తాబాద్ మండలంలోని తిర్మాలాపూర్‌లో మృతి చెందిన ఉమ్మడి మండల బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ సర్వుగారి యాదవరెడ్డి తల్లి రాజవ్వ మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను అదివారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త యాకటి కిష్టయ్య మృతి చెందగా, వారి కటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తిర్మాలాపూర్ గ్రామానికి చెందిన క్రికెట్ అడుతూ పడాల శ్రావణ్ కుమార్ మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, దౌల్తాబాద్ మండలాధ్యక్షుడు రహీముద్దీన్, నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట దౌల్తాబాద్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, మండల బీఆర్ఎస్ నాయకులు దారా సత్యనారాయణ, నాగరాజు, స్టీవాన్ రెడ్డి, గడ్డమిది సత్తయ్య, నిరుడి సత్తయ్య, వెంకటయ్య, బోట్క సత్తయ్య, నాయకులు ఉన్నారు.

అపూర్వ 'సమ్మేళనం'

చేర్యాలలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చేర్యాల, జూన్ 9 : పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాల (1997-98) పదో తరగతికి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పట్టణంలో శివజ్యోతి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. 63 మంది విద్యార్థులు ఒకచోట చేరడంతో సందడి వాతావరణం నెలకొంది. నాటి రోజుల్లో తరగతి గదిలో జరిగిన మధుర జ్ఞాపకాల గురించి సరదాగా మాట్లాడుకున్నారు. 25 ఏండ్ల తర్వాత విద్యార్థులు కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

రాయపోల్‌లో..

రాయపోల్, జూన్ 9 : దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1992-93 బ్యాచి విద్యార్థులు 32 ఏండ్ల తర్వాత ఆదివారం దౌల్తాబాద్‌లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానించారు. ఉపాధ్యాయులు లింగారెడ్డి, చారి, ఆది నర్సింహులు, రాజురెడ్డి, రామ్మూర్తి, రాంరెడ్డి, రంగరాజేశం, పూర్వ విద్యార్థులు గంపరవీ, జక్కుల చంద్రం, సిద్ధిరాములు, అనంద్, కృష్ణ, శంబుప్రసాద్, వేణు, నర్రా నర్సింహులుతో పాటు అప్పటి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సిద్దిపేటలో..

సిద్దిపేట, జూన్ 9 : పుల్లూరు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 1988-89 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం సిద్దిపేటలోని వయోలా గార్డెన్‌లో జరిగింది. ఈ సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు హాజరై చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమ గురువులు ఆంజనేయ చారి, రవీందర్‌రెడ్డి, రాజమణిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పద్మారెడ్డి, దేవేందర్ యాదవ్, గడ్డం తిరుపతిరెడ్డి, కోడూరి శ్రీనివాస్, పైస రంగయ్య, లక్కరసు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

'మల్లన్న' దర్శనం భక్తుల పరవశం

దర్శించుకున్న 15వేల మంది భక్తులు

చేర్యాల, జూన్ 9 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్తులతో నిండిపోయింది. మల్లన్న స్వామి మమ్మేలు స్వామి అంటూ భక్తులు చేసిన నామస్మరణలతో శైవ క్షేత్రం పులకరించింది. స్వామి వారి ఉత్సవాలు ముగిసినప్పటికీ పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 15 వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో బాలాజీశర్మ తెలిపారు. శనివారం సాయం త్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడం తో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడిబియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతి గీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మల్ల న్న ఆలయ ఏఈవోలు గంగా శ్రీనివాస్, బుద్ది శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుడి మల్లికార్జున్, పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

గంగరేగు చెట్టు ఆవరణలో వేచి ఉన్న భక్తులు

సజావుగా ముగిసిన గ్రూప్1 ప్రిలిమ్స్

సిద్దిపేట కలెక్టరేట్,జూన్ 9 : సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం 21 కేంద్రాల్లో నిర్వహించిన టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్,గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షల జిల్లా నోడల్ అధికారి జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ వేర్వేరుగా పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను, సెక్యూరిటీ ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కలెక్టర్ వికాస్ హైస్కూల్, న్యూ జనరేషన్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇందూరు ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన పరీక్షను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లాలో మొత్తం 8230 మందికి 6705 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు.

ఎండిపోతున్న పెద్ద చెరువు

కాలనీలకు పొంచి ఉన్న తాగు నీటి ముప్పు

చేర్యాల, జూన్ 9 : ఐదేండ్లుగా కళకళాడిన పెద్ద చెరువు నేడు వెలవెలబోతున్నది. చేర్యాల ప్రాంతంలో పెద్ద చెరవుల్లో ఒక్కటైన పట్టణంలోని పెద్ద చెరువు ఎండిపోతున్నది. మూడు కాలాల పాటు ఎప్పుడు నిండుగా ఉండే చెరువు ఎండిపోతుండడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు పాలనలో నాటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి పెద్ద చెరువును ప్రతి ఏటా గోదావరి జలాలతో నింపడంతో పట్టణంతో పాటు పరిసర గ్రామా ల్లో భూగర్భ జలాలు పెరిగి నీటి సమస్య ప్రజలకు తప్పింది. ఈ ఏడాది పెద్ద చెరువులోకి నీటిని పంపింగ్ చేయకపోవడంతో చెరువులోని నీళ్లు అడుగంటి పోయాయి. చెరువు కాస్తా పూర్తి స్థాయిలో ఎండిపోతే సమీపంలో ఉన్న వివిధ కాలనీలకు మొదటగా తాగు నీటి ఏర్పడే ప్రమాదం ఉందని పలువురు కాలనీవాసులు తెలుపుతున్నారు. పెద్ద చెరువు మత్తడి వద్ద స్థలం గురించి అఖిలపక్షం ఏర్పా టు చేసి పోరాటాలు చేసిన నాటి ప్రతిపక్ష పార్టీలు నేడు ఎందుకు చెరువులోకి నీటిని పంపింగ్ చేయించేందుకు శ్రద్ధ వహించడం లేదని పలువురు అభిప్రాయం చేస్తున్నారు. పట్టణంలోని కాలనీల్లోని కొన్ని బోర్లు నీటిని పంపింగ్ చేయడం లేదు, పరిస్థితి తీవ్రతరం కాకముందే ముందస్తుగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అడుగంటిన చేర్యాల పెద్ద చెరువు

ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

చేర్యాల, జూన్ 9 : కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అందె అశోక్, అంబటి అంజయ్యగౌడ్ కోరారు.పట్టణంలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఉద్యమకారుడికి ఉచిత వైద్యం, బస్ పాస్, గుర్తింపుకార్డులు మంజూరు చేయాలని, ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు ఎండీ జహీరుద్దీన్, అంబటి నర్సయ్య, తౌట రమేశ్, బండారి సిద్ధయ్య, దూడం అంజయ్య, లక్ష్మయ్య, చింతల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉద్యమకారుడు అంజయ్య గౌడ్

బైరాన్‌పల్లిలో 'జైన చౌముఖి' శిల్పం లభ్యం

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 9 : ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలో వర్ధమాన తీర్థంకరుడు ఉన్న జైన చౌముఖి శిల్పం లభ్యమైనట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని అంగడి వీరన్న ఆలయం సమీపంలో విగ్రహం ఆనవాళ్లు కనిపించడంతో గ్రామస్తులు ఆ విగ్రహాన్ని వెలికితీశారు. 10వ శతాబ్దానికి చెందిన చాళుక్యుల కాలం నాటి సర్వతోభద్ర విగ్రహంగా చరిత్రకారులు గుర్తించారు. ఇలాంటి విగ్రహాల ఆనవాళ్లు బైరాన్‌పల్లితో పాటు ఆకునూరు తదితర సమీప గ్రామాల్లో కూడా లభ్యమైనట్లు వారు గుర్తు చేశారు.

బైరాన్‌పల్లిలో లభ్యమైన జైన చౌముఖి శిల్పం

వ్యవసాయ పనుల జోరు

హుస్నాబాద్‌లో వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. ముఖ్యంగా నారుమడ్లు దున్నడం, పత్తి, మొక్కజొన్న విత్తనాలు వేసే పనుల్లో రైతులు, కూలీలు నిమగ్నమయ్యారు.

-హుస్నాబాద్‌టౌన్, జూన్ 9

తైక్వాండోలో జిల్లాకు మంచి పేరు తేవాలి

విద్యార్థులతో గౌరవ అధ్యక్షుడు రాధాకృష్ణశర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు రామ్మోహన్

సిద్దిపేట కమాన్, జూన్ 9 : విద్యార్థులు తైక్వాండో నేర్చుకోవడం వల్ల మానసిక ఒత్తిడిని అధిగమించడంతో పాటు శారీరక దృఢత్వం.. ఆలోచనాశక్తి పెరుగుతుందని జి ల్లా తైక్వాండో గౌరవ అధ్యక్షుడు వేలేటి రాధాకృష్ణశర్మ అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన కలర్ బెల్టు ప్రమోషన్ టెస్టులో 40 మంది విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చారు. వారికి తైక్వాండో గౌరవ అధ్యక్షుడు రాధాకృష్ణశర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు రామ్మోహన్ పాల్గొని ప్రతిభ చాటిన వారికి బెల్టులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సిద్దిపేట జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

రామోజీరావుకి నివాళి

హుస్నాబాద్‌టౌన్ : రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాత్రికేయులు

హుస్నాబాద్‌టౌన్, జూన్ 9 : ఈనాడు సంస్థల యజమాని రామోజీరావు మృతికి ఆదివారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన పత్రికా రంగంలో చేసిన సేవలను పలువురు గుర్తుచేసుకున్నారు. ప్రెస్‌క్లబ్ నాయకులు పిట్టల తిరుపతి, చల్ల రాజు, నన్నె అజయ్ కుమార్, దుండ్ర ఎల్లయ్య, గాజుల రాజు, ముస్కుల రాంరెడ్డి, గడ్డం ప్రదీప్‌రెడ్డి, కమలాకర్, మార్క రమేశ్, మార్క ప్రవీణ్, పలు నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, అక్కు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, జూన్ 9: రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్, ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతిపట్ల మండల కేంద్రంలో బెజ్జంకి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. క్లబ్ అధ్యక్షుడు సూర్యప్రకాశ్ మాట్లాడుతూ పత్రిక, వ్యాపార, సినిమా రంగాలకు రామోజీ అందించిన సేవలను కొనియాడారు. విలేకరులు, నాయకులు పాల్గొన్నారు.

బెజ్జంకి : రామోజీరావు చిత్రపటానికి నివాళ్లులర్పిస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు, నాయకులు

ఘనంగా గ్రామదేవతలకు బోనాలు

బోనాలతో వెళ్తున్న మహిళలు

బెజ్జంకి, జూన్ 9 : మండల కేంద్రంలో ఎల్లమ్మకు, గాగిల్లాపూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మకు ఆదివారం ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనాలతో గ్రామపూర వీధుల గుండా డప్పుచప్పుళ్ల మధ్య వెళ్లి అమ్మవారికి నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

సీఎంతో నంగునూర్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ముఖాముఖీ

నంగునూరు, జూన్ 9 : నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అత్యధిక 10 జీపీఏలు సాధించాయి. సోమవారం హరిహరకళ భవనంలోసీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించనున్నారు, అందులో భాగంగా నంగునూర్ ఉన్నత పాఠశాలకు చెందిన తేజస్విని, సొప్పరి హారి క, గరిపల్లి వైష్ణవి, కృషిత, కద్రు శ్రీ హర్ష, అక్షయ సీఎం రేవంత్ రెడ్డితో ముఖాముఖీ ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామస్వామి గౌడ్ తెలిపారు. పదోతరగతి పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ రవీందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా మొదటి స్థానంలో చిన్నకోడూరు జిల్లా పరిషత్ పాఠశాల, ద్వితీయ స్థానంలో నర్మెట్ట ఉన్నత పాఠశాల నిలిచింది.

ఆధ్యాత్మికసేవకు 'పద్మశ్రీ'

వర్గల్, జూన్ 9 : ధార్మికప్రసంగాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో విశేషసేవలు చేస్తున్నందకు గానూ వర్గల్ మండలం మజీద్‌పల్లి గ్రామానికి చెందిన తిరుమల మనోహరాచార్యులకు జపమండలి తరుపున పద్మశ్రీ అవా ర్డు వరించింది. జగద్గురు ఆదిశంకరచార్య మహాసంస్థానం వారి పర్యవేక్షణలో ఈ అవార్డును ప్రకటించినట్లు మనోహరాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. భగవంతుడిసేవ, ఆధ్యాత్మికసేవలో మరింతగా పనిచేసేందుకు తనకు ఈ అవార్డు స్ఫూర్తినిస్తుందని తెలిపారు.

తిరుమల మనోహరాచార్యులు

ఆధారాలతో బయట పెట్టాలి

చేర్యాల, జూన్ 9 : తనతో పాటు తమ నాయకుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై సీపీఎం నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణల ఆధారాలతో బయట పెట్టాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునరుద్ధరణ కమిటీ మాజీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో పట్టణంలో మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న ఆలయ చైర్మన్ పదవిని కొనుగోలు చేసే స్థాయికి తాను దిగజారలేదని, పదవిని అడ్డుపెట్టుకుని ఒక్క రూపాయి సంపాదించినట్లు ఆధారాలు ఉంటే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో ఉనికి కోల్పోయిన సీపీఎం నాయకులు ఇకనైనా బుద్ధి తెచ్చుకుని హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు.

కామన్ యోగా ప్రొటోకాల్‌పై వర్క్‌షాప్

సిద్దిపేట, జూన్ 9 : జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కామన్ యోగా ప్రొటోకాల్‌పై జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాస మహర్షి యోగా సెంటర్లో ఆదివారం ఉపాధ్యాయులకు వర్క్‌షాప్ నిర్వహించినట్లు యోగా శిక్షకులు తోట సతీశ్ తెలిపారు. యోగా అసోసియేషన్ సభ్యులు గంగాపురం శ్రీనివాస్, తోట సంధ్య, బస్వ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ప్రజావాణి'

సిద్దిపేట కలెక్టరేట్, జూన్ 9 : ఈ నెల10 సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎం మను చౌదరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీలను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ములుగు, జూన్ 9 : ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని తీవ్రగాయాలపాలై ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రం ములుగులో రాజీవ్ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎస్సై విజయ్‌కుమార్ కథనం ప్రకారం.. జగిత్యాల జిల్లా, రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన బూషణమైన నాంపల్లి(32) తమ బంధువుల ఇంటికి వెళ్ళేందుకు శనివారం అర్ధరాత్రి కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. ఈ క్రమంలో మార్గమధ్యంలో రాజీవ్‌రహదారిపై ములుగు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాంపల్లి తీవ్రగాయాలపాలయ్యాడు. విషయం తెలుసుకున్న ములుగు 108 సిబ్బంది క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతిచెందాడు. శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎన్‌సీసీ శిక్షణ భవిష్యత్‌కు ఎంతో ఉపయోగం

గజ్వేల్, జూన్ 9 : ఎన్‌సీసీ శిక్షణ భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్ మధుసూదన్‌రావు అన్నారు. గత పది రోజులుగా ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ క్యాంపు ముగింపు సందర్భంగా మాట్లాడారు. పదిరోజుల శిబిరంలో క్యాడెట్లకు అందజేసిన శిక్షణ, శిబిర నివేదికను క్యాంపు డిప్యూటీ కమాండెంట్ కెప్టెన్ డాక్టర్ భవానీ అందజేశారు.

సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

బెజ్జంకి, జూన్ 9 : రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మాండ్ల భాస్కర్ కోరారు. మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చలని, పెండింగ్‌లోని డీఏ, ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు న్యాయం చేయలని విజ్ఞప్తి చేశారు.

దళిత హక్కుల రాష్ట్ర స్థాయి సదస్సు కరపత్రం ఆవిష్కరణ

చేర్యాల, జూన్ 9 : పదేండ్లుగా దేశంలో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రామగల్ల నరేశ్ అన్నారు. ఈ నెల 18, 19,20 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరిగే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర స్థాయి సదస్సు, శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్, బీహార్, గుజరాత్, ఏపీ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో దళితుల పై అవమానకరంగా వివక్షను కొనసాగిస్తున్నారని, వివక్ష పోవాలంటే దళితులు ఏకం కావాలన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యంగ రక్షణలో భాగంగా దళితులు ఉద్యమించాలని, 59 కులాల దళితులకు రిజర్వేషన్ పెంచాల్సిందిగా ప్రభుత్వాలు చర్యలు తీసుకునే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన సదస్సు, శిక్షణ తరగతులకు దళితులు భారీగా తరలిరావాలని కోరారు. నాయకులు గూడెపు సుదర్శన్, రామగల్ల కిశోర్, కాటం శ్రీకాంత్, మల్లిగారి భూమ య్య, క్రాంతికుమార్, గజ్జల సురేందర్ పాల్గొన్నారు.

చేర్యాల పట్టణంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నరేశ్